విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
Visalaandhra National Telugu Daily : Estd-1952

## మహిళల నెలసరి సమస్యల పరిష్కారానికి

# శానిటరీ నాప్ కిన్ వెండింగ్ మిషన్ చక్కటి చేయూత

విశాలాంధ్ర – తిరుపతి : మహిళలు ఎదుర్కొనే నెలసరి సమస్యలు పరిష్కారానికి శానిటరీ నాప్ కిన్ వెండింగ్ మిషన్ చక్కటి చేయూత నిస్తుందని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఇన్ చార్జ్ పర్యవేక్షకులు డాక్టర్ భారతి అన్నారు. ప్రసూతి ఆస్పత్రికి గురువారం రుయా ఆస్పత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యులు చినబాబు కోరిక మేరకు మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య శానిటరీ నాప్ కిన్ వెండింగ్ మిషన్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నెలసరి మూడు రోజుల లో ఎన్నో సమస్యలకు లోనవుతున్నారు చెప్పారు. ఆర్థికంగా లేకపోవడం వలనో అవగాహన లోపం తోనో ఇప్పటికీ ఆ మూడు రోజులూ పాత వస్త్రాలనే ఉపయోగిస్తున్నారని చెప్పారు. చాలా మంది నిరక్షరాస్యులు పాత వస్త్రాలనే ఉపయోగించడం వలన కొన్ని రకాల గర్భకోశ వ్యాధులకు గురి అవుతున్నారు ఆవేదన వ్యక్తంచేశారు. రుతుక్రమంలో ఉపయోగించ డానికి మార్కెట్లో ఎన్నో రకాల నాప్ కిన్స్



అందుబాటులో ఉన్నాయని అయినా ఎక్కువ మంది వాటిని వాడేందుకు ముందుకు రాలేకపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రుయా ఆస్పత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యులు చినబాబు మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి లో సుమారు 350 మంది ప్రతిరోజూ ఇన్ పేషెంట్లు గాను, ఎంతో మంది అవుట్ పేషెంట్లు గాను చికిత్స పొందుతున్నారని ,ప్రతి రోజూ 60 కి పైగా ప్రసవాలు జరుగుతున్నాయని వివరించారు. వీరిలో మందులతో పాటు నాప్ కిన్స్ కు డబ్బులు వెచ్చించలేని వారు ఎంతోమంది ఉంటారని ఇలాంటి వారికి ఉపయోగపడటానికి మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య శానిటరీ నాప్ కిన్ వెండింగ్ మిషన్ అందించారని పేర్కొన్నారు. అవసరమైన వారు కేవలం ఐదు రూపాయల నాణాన్ని ఈ మిషన్ లో వేసి నాప్ కిన్ పొందవచ్చు అన్నారు. ఈ నాప్ కిన్ ఉపయోగించడం వలన వ్యక్తి గత ఆరోగ్యం మెరుగు పడుతుందని, ఈ అవకాశాన్ని కల్పించిన దాతలకు అభినందనలు చినబాబు తెలియజేశారు. ఆస్పత్రికి వచ్చే మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూరప్ దేశం గోమేల్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ వైస్ డీన్ ఇహర్ పాల్ట్, ఎస్వీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, పి. ఆర్.ఓ కిరణ్, రుయా ఆర్ యంఓ డాక్టర్ శ్రీహరి, రుయా, ప్రసూతి ఆస్పత్రుల బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు ఫాహిమ్, హరిత, జగీల గోపి, హేమాద్రి, జితేంద్ర, అశోక్, నర్సింగ్ పర్యవేక్షకురాలు, హెడ్ నర్సులు పాల్గొన్నారు.

Page No:- 5, Date: 22/06/2018, Friday
Chittoor Edition